శ్రీశైలానికి భారీగా వరద

- ఎల్లుండి గేట్లు ఎత్తే అవకాశం
- 4,34,483 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 874.20అడుగులకు చేరిన నీటిమట్టం
- జూరాల నుంచి 2,98,882 క్యూసెక్కులు గేట్ల ద్వారా దిగువకు..
- నారాయణపూర్ నుంచి 3.27లక్షల కూసెక్కుల అవుట్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 28, ప్రభాతవార్త ఃఃశ్రీశైలం డ్యాంకు భారీగా వరద చేరుతున్నది. జూరాల నుంచి 41 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయానికి జూరాల, సుంకేసుల నుంచి 4,34,483 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదుకావడంతో 874 అడుగులకు చేరగా ప్రస్తుతం 152 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. దీంతో అధికారులు ఎల్లుండి గేట్లు ఎత్తనున్నట్లు ప్రకటించారు. మరోవైపు కర్ణాటక ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తున్నది.

874అడుగులకు శ్రీశైలం డ్యాం..

జూరాల నుంచి 41 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయానికి జూరాల, సుంకేసుల నుంచి 4,34,483 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 874.20 అడుగులు, 152 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. ఇదే స్థాయిలో వరద వస్తే మరో రెండు రోజుల్లో గేట్లు తెరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా తెలంగాణ, ఆంధ్రా రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి ద్వారా 60,977క్యూసెక్కుల నీటిని దిగువ సాగర్‌కు వదులుతున్నారు. వరద ఇలాగే కొనసాగితే నేటి రాత్రి వరకు జలాశయం పూర్తి స్థాయిలో నిండుతుంది. దీంతో ఎల్లుండి గేట్లు ఎత్తి దిగువన సాగర్‌కు నీటి విడుదల చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రియదర్శిని జూరాలకు..

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఆదివారం 3,04,000 క్యూసెక్కుల వరద డ్యాంకు చేరగా 41గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 2,75,538 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 18వేల938క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 7.971టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని 276 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు,లిఫ్ట్ -750, కోయిల్ సాగర్‌కు 315, నెట్టెంపాడు 750క్యూసెక్కులు, సమాంతర కాలువకు 600 క్యూసెక్కుల వరదను విడుదల చేశారు. ప్రియదర్శిని జూరాల డ్యాంకు వరద రావడంతో జలకళను సంత రించుకున్నది. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. దీంతో నారాయణపూర్ ప్రాజెక్టుకు 3లక్షల20వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా 3లక్షల 7వేల366క్యూసెక్కుల వరద దిగువకు వదలుతున్నారు. దీంతో ప్రాజెక్టు పూర్తి స్థాయి మట్టం 490మీటర్లు, 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 490మీటర్లకు చేరగా 24.489టీఎంసీలుగా నమోదు అయింది. పరీవాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసింది.

శ్రీశైలం డ్యాంలో ప్రస్తుత నీటిమటటం

తిరుచ్చి వాహనంపై ఊరేగిన వేంకటేశ్వరస్వామి

దేవరకద్ర,జులై 28 ప్రభాతవార్త:

మన్యంకొండ శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

రైతుల రుణం తీర్చుకుంటాం..



దివంగత జైపాల్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు

ఆగస్టులో రూ.2లక్షల రుణమాఫీ

- జూలై 31లోపే రూ.లక్షాయాభై వేల వరకు రుణమాఫీ
- తాను చదివిన తండ్రా హైస్కూల్‌కు రూ.5కోట్లు..
- ముచ్చర్లలో రూ.100కోట్లతో స్కిల్ యూనివర్సిటీ
- కల్వకుర్తికి 100పడకల దవాఖాన
- త్వరలోనే హైదరాబాద్-కల్వకుర్తికి ఫోర్‌లేన్ రహదారి
- 2014లో సీఎం అభ్యర్థిగా జైపాల్‌రెడ్డిని ప్రకటించకపోవడం వల్లే అధికారం కోల్పోయాం..
- తెలంగాణ ఏర్పాటులో జైపాల్‌రెడ్డిది కీలకపాత్ర..
- కల్వకుర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- కొట్రలో దివంగత ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్తఃఃః

కల్వకుర్తి అభివృద్ధికి పెద్దపీట...

(మొదటి పేజీ తరువాయి)

చేసి ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరడంతో పాటు తలకొండపల్లి నుంచి కొత్త గేటు వరకు ఫారెస్ట్‌లో రోడ్డు వస్తున్నందున ఫారెస్ట్ అధికారులు నిరాకరిస్తున్నారని, ఆ సమస్యను పరిష్కరించి డబుల్ రోడ్డును మంజూరు చేయాలని కోరారు. గోకారం, ఇర్విన్ గ్రామాల రిజర్వాయర్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మిస్తామని హామీలు గుప్పించి ఎట్టకేలకు చెరువు కట్టలను తవ్వి అర్ధాంతరంగా వదిలేశారని, ఆ రిజర్వాయర్లను పూర్తి చేస్తే సాగునీరు పుష్కలంగా అందుతుందని, దీంతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, ఈ నిర్మాణాలను చేపట్టాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు. ఆమనగల్లు పట్టణంలో ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీర్చాలని ఆయన కోరారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పెండింగ్‌లో ఉన్న కాల్వలను పూర్తి చేసి మాడ్గుల వరకు సాగునీటిని అందించి స్వర్గీయ నూదిని జైపాల్‌రెడ్డి నామకరణం చేయాలని ఆయన సీఎంను కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి ఈ ప్రాంత రైతు బిడ్డలు సుఖశాంతులతో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రాజెక్టును ప్రారంభిస్తే గత పాలకుల నిర్లక్ష్యానికి పూర్తి కాలేదని, నూదిని జైపాల్‌రెడ్డి ఆశయ సాధనను కొనసాగించి ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నేరవేర్చేందుకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ మొత్తం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరిన అభివృద్ధి పనులకే సరిపోతుందని, అన్ని ఇవ్వకపోయిన కొన్నింటిని ఈ సభలోనే మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి మంజూరు చేశారు.

నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చాలి...

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

దట్టమైన అటవీ ప్రాంతం అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో ఉన్న అటవీ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. నల్లమల్ల ప్రాంతంలో 14 చూడదగ్గ ప్రదేశాలు ఉన్నాయని, గత కొన్ని రోజుల క్రితం ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, జూపల్లి కృష్ణారావులతో కలిసి వీక్షించడం జరిగిందన్నారు. నల్లమల్ల ప్రాంతంలో ఉన్న 14 ప్రదేశాలను డెవలప్‌మెంట్ చేసి టూరిజం హబ్‌గా మారిస్తే తెలంగాణ ప్రాంతానికే కాదు యావత్ భారత్ దేశానికి సైతం ఈ ప్రాంతం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తుందన్నారు. ప్రజలు చూడదగ్గ ఎన్నో అందాలు నల్లమల్లలో దాగి ఉన్నాయని, అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో ఎన్నో ఔషధ మొక్కలు కలిగి ఉన్నాయని, ఈ ప్రాంతంలో ఆయుర్వేదిక రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడాలని కోరారు.

నూదిని జైపాల్‌రెడ్డి వారసుడిగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

స్వర్గీయ మాజీ పార్లమెంట్ సభ్యులు, కల్వకుర్తి ప్రాంత ముద్దుబిడ్డ నూదిని జైపాల్‌రెడ్డి వారసుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి కోరారు. నూదిని జైపాల్‌రెడ్డి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కోసం ఢిల్లీలో గళమెత్తి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగారని గుర్తు చేశారు. జైపాల్‌రెడ్డి ఆశయ సాధనను ముందుకు సాగిస్తూ కల్వకుర్తి ప్రాంత ప్రజల ఆకాంక్షను నేరవేరుస్తూ నూదిని జైపాల్‌రెడ్డి వారసుడిగా నిలువాలని ఆయన కోరారు.

కోయిల్‌సాగర్‌లో తగ్గిన నీటిమట్టం

దేవరకద్ర,జులై28 ప్రభాతవార్త:జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో ఆదివారం నీటిమట్టం తగ్గింది. ప్రాజె క్టునుండి మహబూబ్‌నగర్‌కు తాగునీటికోసం నీటిని తరలించ డంతోపాటు అంతగా వర్షాలు కూడ కురవకపోవడంతో ప్రాజె క్టులో నీటిమట్టం పెరగడంలేదు.ఆదివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో 17.5ఫీట్లు ఉన్న నీటిమట్టం 17కు తగ్గింది. కోయి ల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.

అచ్చమ్మకు చేయూత

గద్వాల టౌన్,జులై 28,ప్రభావార్త:వడ్డేపల్లి మున్సిపాలిటీ పరధిలోని శాంతినగర్‌లో ఏలాంటి ఆదరణ లేకుండా జీవిస్తున్న అచ్చమ్మ కు 2200 రూపాయలతో పాటు , నెలకు సరిపడి నిత్యావసర సరుకుల ను శాంతినగర్ సేవా సమితి ,వడ్డేప ల్లి సభ్యులు ఆదివారం రోజు అందిం చారు ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ గత నెల నుంచి అచ్చమ్మకు సేవా సమితి ఆర్థిక సహాయము అందిస్తు వస్తుందని ,ఈ నెలలో దాతలు మొబైల్స్ వేణు ,గాయత్రి శ్రీను ,గౌసియా,శ్రీను మార్కెట్ మోహిన్ ,దేవేందర్ రెడ్డి దాతల సహకారంతో రూ.1800 నిత్యావసర సరుకులు ఇచ్చి 2200 రూపాయలు అందించామని ,అచ్చమ్మకు ఒక ఆధారం దొరికే వరకు సేవ సమితి అండగా ఉంటుందని అని సేవా సమితి సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమంలో షేక్ అస్లాం షరీఫ్ హన్మి రెడ్డి ,వెంకటేష్ ,దొండేరమేష్ ,రాజు ,శివుడు ,మాలిక్ ,ఆటో ఖలీల్ పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు ఘన సన్మానం

కొత్తకోట జులై 28 ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన రైల్వే ఉద్యోగి మోసిన్ ఖాన్ వారి కుటుం బ సభ్యులు ఉమ్రా యాత్ర లో భాగంగా పవిత్ర మక్కా మదీనాకు వెళ్తున్న శుభ సందర్భంలో మైనార్టీ నా యకులు శాలువా పూలమా లతో ఘనంగా సన్మానించా రు. క్యూఆర్ ఫంక్షన్ హా ల్లో ఏర్పాటు చేసిన ఉమ్రా యాత్రికుల సన్మాన కార్యక్ర మంలో పాల్గొని రైల్వే ఉద్యోగి రషీద్ ఖాన్‌కు వారి కుటుంబ సభ్యులకు సత్కరించి పవిత్ర ఉమ్రా యాత్ర విజయవం తం కావాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకంటే ముందు మాజీ వార్డు సభ్యులు ఎండి బాబా గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జామే మసీదు అధ్య క్షులు అబ్దుల్లా సాబ్, ముస్లిం, మైనారిటీ పెద్దలు కరెంట్ గఫార్ సాబ్, కరెంట్ ఖాలిక్ సాబ్, సోడా బషీర్ సాబ్, జ్యూస్ సెంటర్ గఫూర్ సాబ్, మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఖదీర్ ఖాన్, బీఆర్ఎస్ పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండి షకీల్, మదనాపురం కాంగ్రెస్ నాయకులు పెయింటర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

మదనపురం మార్కెట్ చెర్మెన్‌కు ఘన సన్మానం

కొత్తకోట జులై 28 ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం ఎస్సి కాలనీ యువకులు మదనాపురం మార్కెట్ కమిటీ చెర్మెన్ గా నూతనంగా ఎన్నికైన పల్లెపాగు ప్రశాంత్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కొత్తకోట మున్సిపాలిటీలో ఎస్సీ కాలనీలో యువకులు ఎక్కువగా ఉన్నందున రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ వాలీబాల్, షటిల్, క్రికెట్, కబడ్డీ, ఇతర వసతులు ప్రస్తుత ఎమ్మెల్యే తో మాట్లాడి కాలనీని అభివృద్ధి చేయాలని యువకులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎస్సీ కాలనీకి సంబంధించి ఎవరికైనా ఏదైనా అనారోగ్య సమస్యలు హాస్పిటల్లో జాయిన్ అయితే వారికి అవసరం అయినప్పుడు తక్షణమే సిఎం రిలీఫండ్ చెక్కులు, ఎల్ఓసి తక్షణమే అందే విధంగా చూడాలని, పార్టీలకు అతీతంగా అందరికీ మీ సహాయం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనంపల్లి కిరణ్, కొమ్ము అమర్, కళ్యాణ్, అభి, శ్రావణ్, అభిలాష్, కిట్టు, బిట్టు, దర్శన్ రాకేష్, జనంపల్లి దాస్ సునీల్, చింటూ, సన్నీ, సిద్దు, చిన్న, పవన్, ఆకాష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లు తయారు చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

దోషులు ఎంతటి

వారైనా కఠినంగా శిక్షించాలి

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

వారిని ఉపేక్షించొద్దు

సీపీఎం కార్యదర్శి వెంకట్ స్వామి డిమాండ్

విలేకరులతో మాట్లాడుతున్న సీపీఎం కార్యదర్శి వెంకట్ స్వామి

గద్వాల ,జులై 28 ప్రభాతవార్త : డబ్బు సంపా దనే ధ్యేయంగా ప్రజలకు ప్రమాదకర మత్తు పదార్థాలకు బానిసలను చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కల్తీకల్లు మాఫియా ఆగడాలు రోజు, రోజుకు శృతి మించుతున్నాయ ని ప్రమాదకరమైన మత్తు పదార్థాలకు ప్రజలను బానిసలు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రజలకు మత్తుకు బానిసలను చేస్తున్నారని, కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిని ఉపేక్షించకుండా అధికారులు వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వెనకాల ఎవరున్నా. ఎంతటి వారైనా వదిలిపెట్టొదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ నాయకుల అండదండలతో కల్తీకల్లు తయారు చేస్తున్నట్లుగా పత్రికల్లో కథనాలు వస్తున్నాయని అధికారులు సమగ్రమైన విచారణ జరిపించి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా జిల్లాలో యాంటీ నర్కోటిక్ డ్రగ్స్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహిస్తున్నా కల్లీకల్లు తయారు చేయడం మానుకోవడం లేదని నిషేధిత మత్తు పదార్థాలు కలపడం వల్ల ప్రజలు కల్లుకు బానిసలు అవుతున్నారని కల్లు దొరకని సందర్భాలలో వింత చేష్టలు చేస్తూ పిచ్చిగా వ్యవహరిస్తున్నారని గతంలో కరోనా సందర్భం లో కూడా ఇలాంటి అనేక సంఘటనలు జరిగా యని అన్నారు. అధికారులు సమగ్రమైన విచార ణ జరిపి కల్తీ కల్లు తయారు చేస్తున్న వాని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఎంతటి వారైనా వదలకుండా కఠినంగా శిక్షించా లని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామితో పాటు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేరు నరసింహ. నాయకులు గజేంద్ర, ఆది పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాలతో ఏర్పాటు చేయాలి

భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

కొత్తకోట జులై 28 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బలి నిక్సన్ డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తకోట మండల కేంద్రంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. 1998 సెస్సు చట్టం ప్రకారం నిధులను అధికారులు సమర్థవంతంగా వసూలు చేయాలని నిర్మాణా రంగా కార్మికులకు కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన కార్మికులకే నష్టపరిహారాలు చెల్లించాలని ప్రమాద మరణానికి ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షలను పది లక్షలకు పెంచాలని సహజ మరణానికి ఇస్తున్న లక్ష రూపాయలను ఐదు లక్షలకు దహన సంస్కరణల ఖర్చు ప్రసూతి వివాహ కానుకలను 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుండి రావాల్సిన తెలంగాణ వాటా 450 కోట్లు తెలంగాణ వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని కోరారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్షిప్‌లు గృహ వసతి అడ్డాలో మౌలిక సౌకర్యాలు కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము వెల్ఫేర్ బోర్డు నుండి అక్రమంగా దారి మళ్లించిన వెయ్యి ఐదు కోట్లను బిసి బందుకు కేటాయించిన 250 కోట్లు ను తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే వెంకటయ్య, సెంట్రింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం శ్రీను, కొత్తకోట భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు ఆశన్న, చర్లపల్లి సంఘం అధ్యక్షులు సనత్, అమడబకుల సంఘం అధ్యక్షులు పి కురుమూర్తి, బూత్కూరు సంఘం అధ్యక్షులు రాములు, కానాయపల్లి సంఘం ఉపాధ్యక్షులు నారాయణ, కోశాధికారి కృష్ణయ్య, రామకృష్ణాపురం సంఘం కోశాధికారి చంద్రమౌళి, నాయకులు వెంకటేష్, నాగన్న, కుమార్, నాగరాజు, లింగన్న, కే నరేష్, రామకృష్ణ, కురుమన్న, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు బిఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

సదస్సు విజయవంతం చేయండి.. బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రాములు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్ రాములు, అతీక్ రహమాన్

గద్వాల జులై 28 ప్రభాతవార్త : రేపు సోమవారం 29 న గద్వాలలోని కెఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఆత్మీయ సమ్మేళ న కార్యక్రమారన్ని జయప్రదం చేయండని బిఆర్ఎస్ నాయకు లు నాగర్దొడ్డి వెంకట్ రాములు, అతీక్ రహాయాన్, ఆటో మక్బుల్, పల్లయ్యలు అధికారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత గద్వాల రాజకీయాల పై చర్చ ఉంటుందన్నారు. గ్రామాల సమస్యల పై చర్చ ఉంటుందన్నా రు. గ్రామాల సమస్యల పై, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడనికి చర్చ ఉంటుందన్నారు. పార్టీ నీ సంస్థ గత నిర్మాణానికై చర్చ జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా పార్టీలో అన్ని విధాల ఎదిగిన. ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామస్థాయి నాయ కులు, వివిధ గ్రామాల నాయకులు వీరందరి సూచనలు, సలహాలు మేరకు బిఆర్ఎస్ పార్టీ నిర్మాణానికి. సంస్థ గతంగా బలోపేతం చేయడానికి చర్చ జరుగుతుందన్నారు. కావున, పార్టీ శ్రేణులు అందరూ ఈ సంచలన చర్చా కార్యక్రమంలో పాల్గొని ఆత్మీయ సమ్మేళన సభను జయప్రదం చేయగలరని నాగర్ దొడ్డి వెంకట్రాములు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, సీనియర్ నాయకులు అతికూర్ రహమాన్, టవర్ మక్బుల్, యూనుస్ పాల్గొన్నారు.

30 న భారత్ మాల రోడ్డు నిర్వాసీత రైతుల జిల్లా సదస్సు జయప్రదం చేయండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి వెంకట్ స్వామి

గద్వాల టౌన్,జులై 28 ప్రభాతవార్త:ఈనెల 30వ తేది మంగ ళవారం ఉదయం 13.40 గంటలకు గద్వాల నిర్వాసిత రైతు ల జిల్లా సదస్సు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు నంద్యాల నరసింహారెడ్డి వస్తున్నారని నిర్వాసిత రైతులు అంపేష్ ,అనంత రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంటస్వామి తెలిపారు .ఆదివారం గద్వాల లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో భార త్ మాల ఆరు వరసల రహదారిలో భూములు కోల్పోయిన రైతుల పట్ల ప్రభుత్వము ,జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని రెండు సంవత్సరాలు అయినా సమస్య పరిష్క రించకుండా తాత్సరం చేస్తున్నారని అన్నారు.నిర్వాసిత రైతు లందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం వెంటనే ఆర్బిట్రే షన్ ప్రక్రియ పూర్తి చేసి రెండవ విడతలో ఇచ్చినట్లుగా రైతు లందరికీ నష్టపరిహారం పెంచి ఇవ్వాలని భారత్ మాల రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని ,బావులు ,బోర్లు పైపులైన్లు ,చెట్టు నష్టపోయిన రైతులకు కూడా నష్టపరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆ సదస్సుకు జిల్లాలోని భారత్ మాల రోడ్డు నిర్వాసిత రైతులందరూ హాజరుకావాలని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి నిర్వాసిత రైతులు అంపేష్,అనంతరెడ్డి ,శేఖర్ ,పాల నరసింహాలు ,పూజరి నరసింహాలు తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డులలో శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమం



18 వ వార్డులో శుభ్రత, పరిశుభ్రతలో భాగంగా క్లిన్ చేయిస్తున్న కౌన్సిలర్

గద్వాల జులై 28 ప్రభాతవార్త : 18 వ వార్డు లోని ఖాళీ స్థలంలో వెలిసిన ముళ్లచెదలను, చెత్తను కౌన్సిలర్ నరహరి గౌడ్ ఆదివారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 18 వ వార్డు కౌన్సిలర్ నరహరి గౌడ్ శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గద్వాల పట్టణంలోని 18వ వార్డు, పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల ఓ ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండి ఉండడంతో దోమలు ప్రబలుతున్నాయని ప్రజలు అంటున్నారు. వాటిలో పాములు కూడా తరచూ తిరుగుతున్నాయని ప్రజలు కౌన్సిలర్ కు తెలిపారు. ఆరు బయట పిల్లలు ఆడుకునే క్రమంలో పాములు కాటు వేసే ప్రమాదం ఉందని, కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఆదివారం వార్డు కౌన్సిలర్ నరహరి గౌడు కు విషయం తెలుపగా, ఆయన వెంటనే స్పందించి ఆ ఖాళీ స్థలంలోని చెత్తా, చెదారాన్ని జెసిబి సహాయంతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నరహరి గౌడ్ మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త చెదారాన్ని బయట వేయకుండా, చెత్తను మున్సిపాలిటీ కి చెందిన చెత్తను సేకరించే చెత్త ఆటోలో వేయాలని ఆయన తెలిపారు. కాగా మన వార్డులో ఏ సమస్యలున్నా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, అంజి, అన్వేష్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

రూ.75వేలు రూపాయలు ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

బాధితులకు ఎల్ఓసి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

గద్వాల జులై,28 ప్రభాతవార్త:గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గంలోని కే.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట గ్రామానికి చెందిన ఆనంద్ కుమార్ తండ్రి లక్ష్మయ్య శెట్టికు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 75 వేలు రూపాయలు ఎల్ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రపాణి రెడ్డి,కురుమన్న సుదర్శన్,మొహిద్దిన్ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే సతీమణి

గద్వాల ,జులై 28,ప్రభాతవార్త:గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్ బ్యాంక్ ఎట్ హోల్ 27వ వర్డ్ చెంది గంజి లక్ష్మీనారాయణ, మనవరాలు గద్వాల మండలం వీరపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిరెడ్డి మనమరాలు మొదటి జన్మదిన వేడుకలో గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని జన్మదిన సందర్భంగా చిన్నారికి ఆక్షింతలు వేసి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ ,కౌన్సిలర్స్ మురళి ,దౌలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు ,రామాంజనేయులు ,దౌలన్న ,వెంకటస్వామి ,వెంకటేష్ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

లారీ ఢీకొని వ్యక్తి మృతి

మక్తల్ జులై 28 ప్రభాతవార్త: మక్తల్ పట్టణ సమీపంలోని దం డు క్రాస్ రోడ్డు వద్ద లారీ బైక్‌ను ఢీకొట్టడంతో బైక్ పై వెళ్తోన్న గద్వాల్ రమేశ్ 47 అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆది వారం ఉదయం జరిగింది. నర్వ మండలం పాతర్‌చేడ్ గ్రామానికి చెందిన రమేశ్ గత కొంతకాలంగా మక్తల్ పట్టణంలోని తాహసి ల్దార్ కార్యాలయం వద్ద సోడా బండి నిర్వహిస్తూ, మక్తల్ అంబే ద్కర్ నగర్‌లోనివసిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం ఉద యం తన బైక్ పై స్వగ్రామం పాతర్‌చెడ్ కు వెళ్తుండగా, స్థానిక పెద్ద చెరువు వద్ద ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢికొట్టింది. దీంతో తీవ్ర గాయాల పాలైన రమేశ్‌ను స్థానికుల సాయంతో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు ధ్రువీకరించారు.రమేశ్‌కు భార్య జములమ్మతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

గోపాల్‌పేట జులై 28 ప్రభాతవార్త : గోపాల్‌పేట మండలం లోని పోలికేడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జనుంపల్లి గోపాల్ రెడ్డి వయస్సు 83 సంవత్సరాలు గుండె ఫోటుకు గురై హైదరబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కి తిసుకు వెళ్ళారు, చికిత్స పొందుతూ ఆదివారం రోజు ఉదయం మరణించారు, ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడు నమస్తే తెలంగాణ సీనియర్ రిపోర్టర్ రాధాకృష్ణ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారిని ధైర్యంగా ఉండాలి అని భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు, తిరుపతి రెడ్డి, తిరుపతి యాదవ్, రాజేష్ గౌడ్, వర్నె రాజు, మన్యం నాయక్, మతిన్ చిట్యాల రామ, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని సన్మానించిన దివ్యాంగులు

గద్వాల ఎమ్మెల్యేని కలిసిన దివ్యాంగుల సంఘం అధ్యక్షులు చంటిబాబు ,దివ్యాంగులు

గద్వాల ,జులై 28 ప్రభాతవార్త:గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సేవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నికలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించినారు.అదేవిధంగా దివ్యాంగులకు కమ్యూ నిటీ హాల్ నిర్మించాలని దివ్యాంగుల పలు సమస్యల పై విన తిపత్రం అందజేశారు .దివ్యాంగుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సేవ సంఘం అధ్యక్షులు యం,వియం ,బాబు చంటి ,ఉపాధ్యక్షుడు జయంతుడు తదితరుల పాల్గొన్నారు.

గుర్తుకొస్తున్నాయి..

- వెల్దండ మండల మిత్రులతో సన్నిహిత స్నేహ బంధం...
- సీఎం హోదాలో కల్వకుర్తికి రావడంతో సంబురపడ్డ మిత్రులు...
- వెల్దండ మండలాభివృద్ధికి సీఎం ప్రత్యేక కృషి...
- మొదటగా విద్యాభివృద్ధికై రూ.5కోట్లు మంజూరు...

కల్వకుర్తి, జూలై 28 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండల కేంద్రానికి చెందిన మిత్రులు చిన్న నాటి స్నేహ పూర్వకంగా ఉంటూ రాజకీయ ఎదుగుదలకు చేయూతనందించి వెన్నంటి ఉన్న మిత్రులతో సన్నిహితబంధం నేటికి కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మిత్రులు సన్నిహిత బంధంతో వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఆ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ఎలాంటి సమస్యలు లేకుండా మౌళిక వసతులను కల్పించేందుకు పాఠశాలల అభివృద్ధికై రూ.5కోట్లను మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. మిడ్జిల్ మండలంలో మొదటి సారిగా జెడ్పీటీసీగా పోటీచేసినప్పటి నుంచి వెల్దండ మండల మిత్రులు సహకరిస్తూ నా గెలుపులో పాలు పంచుకొని నేటికి సీఎం హోదాలో ఉన్న కూడా తన మిత్ర బృందానికి సన్నిహిత్యాన్ని కొనసాగిస్తూ వస్తున్నానని సీఎం తెలిపారు. 25 సంవత్సరాల స్నేహ బంధంలో ఏనాడు కూడా వారి అవసరాలు తీర్చమని కోరలేదని, అలాంటి మిత్రులతో కలిసి ఉండటం శుభసూచికమని సీఎం పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థుల గెలుపునకు నిరంతరం శ్రమించారని, మా మిత్రుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేశారు. నేను సీఎం కావాలన్న వారి ఆకాంక్ష నేరవేరి సీఎం హోదాలో కల్వకుర్తికి మొదటి సారి రావడంతో నా సన్నిహిత మిత్రులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వారు పలికిన స్వాగతభిమానాలు మరువలేనని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.

బహిరంగ సభ సక్సెస్

- సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి

కల్వకుర్తి, జూలై 28 ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత సూదిని జైపాల్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రం కొట్ర చౌరస్తాలో ఏర్పాటు చేసిన క్యాంస విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం నిర్వహించిన బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగులు అమరులై ప్రాణ త్యాగాలు చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీతో చర్చించి రాష్ట్ర ఏర్పాటుకు పునాదులు వేసిన సూదిని జైపాల్‌రెడ్డిని ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మరిచి ఆయన జ్ఞాపకాలను లేకుండా చేయాలని చూడటం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి జ్ఞాపకాలను తెలంగాణ ప్రజలకు చిరకాలం గుర్తుండేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన 5వ వర్ధంతి సందర్భంగా కొట్ర చౌరస్తాలో ఏర్పాటు చేసిన క్యాంస విగ్రహావిష్కరణతో పాటు కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వరాలు కురిపించడంతో సభకు విచ్చేసిన ప్రజలందరు ఆనందహేళిలో కేరింతలు చేస్తూ సభను సక్సెస్ చేశారు. క్యాంస విగ్రహావిష్కరణ, సభ సక్సెస్‌కు సహకరించిన కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సభ స్థలి

సూదిని జైపాల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం

వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్ర ఐజీ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌ల పర్యవేక్షణలో పోలీసులు గట్టిబందోబస్తు చర్యలు చేపట్టి సభ విజయవంతానికి సహకరించారని ఎమ్మెల్యే తెలిపారు.

సీఎంకు వలువురు నాయకుల సన్మానం....

కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం హోదాలో మొదటి సారి విచ్చేసిన రేవంత్‌రెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రేవంత్‌రెడ్డి సన్నిహితులు స్వాగతం

ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. పలువురు మెమోంటోలు బహుకరించారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు బిడ్డ కావడంతో రైతు రుణమాఫీ చేసి రైతుల రుణాన్ని తీర్చుకోవడంతో నాగలిని బహుకరించారు.

సీఎంకు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ...

కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హెలిక్యాప్టర్‌లో విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ్మ, జూపల్లి కృష్ణారావులకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు స్వాగతం పలికారు. భద్రత నిబంధనలు పాటిస్తూ అక్కడి నుంచి సభ స్థలికి సీఎంను సురక్షితంగా తీసుకొచ్చారు.

బహిరంగ సభలో ఐజీ సత్యనారాయణ పర్యవేక్షణ...

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్ర ఐజీ సత్యనారాయణ పర్యవేక్షణ చేస్తూ తన సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ సభ ప్రాంగణంలో తిరుగుతూ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సభ స్థలి లోపలికి అనుమతులు లేని వారిని రానివ్వకుండా గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు.

కల్వకుర్తికి సీఎం వరాల జల్లు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జూలై 28 ప్రభాతవార్త:కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వరాల జల్లును కురిపించారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావుతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కల్వకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విధంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి పనులను మంజూరు చేయాలని కోరడంతో... సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వరాల జల్లును కురిపించారు. ఎన్నికల ముందు కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన సభలో కల్వకుర్తి అభివృద్ధికి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉంటామని, ఇచ్చిన హామీ నేరవేరుస్తూ మొదటి సారిగా సీఎం హోదాలో కల్వకుర్తి గడ్డకు వచ్చిన తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేశారు.

- సీఎం రేవంత్‌రెడ్డి చదువుకున్న తాండ్ర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను అధునాతన హంగులతో, అత్యాధునిక పరిజ్ఞానం విద్యార్థులకు అందించే విధంగా మోడల్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు రూ.5కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.
- కల్వకుర్తి పట్టణంలో ఆర్ఆండ్‌బీ అతిథి గృహానికి రూ.5కోట్ల మంజూరు.
- కల్వకుర్తి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు 100 పడకల ఆసుపత్రిని నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఏర్పడిన వైద్య ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.
- ప్రతి తండా, గ్రామం నుంచి మండల కేంద్రానికి

- కల్వకుర్తి అభివృద్ధికి ఇద్దరు ఎమ్మెల్యేలు...
- అత్యాధునిక హంగులతో తాండ్ర జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నిర్మాణం...
- ప్రతి తండా, గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం....
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అనుసంధానంగా రవాణా సౌకర్యాన్ని మెరుగు పర్చేందుకు రూ.180 కోట్ల నిధులతో ఆర్ఆండ్‌బీ రోడ్లను నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు.

- వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేకంగా రూ.5కోట్ల నిధులను మంజూరు చేశారు.
- ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణాలకు నిధులు, 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు. ఆమనగల్లులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.10 కోట్లు మంజూరు.
- సూదిని జైపాల్‌రెడ్డి స్వగ్రామమైన మాడ్గుల మండల కేంద్రం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు, మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.10కోట్ల నిధుల మంజూరు.
- కల్వకుర్తి నియోజకవర్గంలో 5 హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణాల కోసం రూ.15 కోట్ల మంజూరు.
- కడ్తాల్ మండలం ముచ్చర్ల గ్రామ సమీపంలో 50 ఎకరాల్లో రూ.100కోట్ల నిర్మాణంతో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటి ఏర్పాటు. ఆగస్టు 1న రూ.10కోట్ల నిధులు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమం.

కల్వకుర్తి ప్రాంతానికి సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి మొదటి సారిగా రావడంతో కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించారు. సీఎం కురిపించిన వరాలన్నింటని త్వరలోనే పూర్తి చేసి కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

రైతుల రుణం తీర్చుకుంటాం..

(మొదటి పేజీ తరువాయి)

కూడాలేదన్నారు. వచ్చేవి కార్యకర్తల ఎన్నికలని సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలుగా గెలిపించుకుంటామన్నారు. సర్పంచుల ఎన్నికలకు సమాయత్తం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఎంత ఎదిగినా కల్వకుర్తి..నల్లమల బిడ్డనే..

ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్లు జెడ్పీటీసీగా, శాసనసభ్యుడిగా, ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడిగా నేడు ముఖ్యమంత్రిగా ఎంత ఎత్తుకు ఎదిగినా తాను నల్లమల బిడ్డనే అన్నారు. కల్వకుర్తిలోని మిడ్జిల్ ప్రజలు నాటిన మొక్కే నేడు మహావృక్షంగా మారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి వచ్చానని చెప్పారు. రాష్ట్రమే కాదు దేశ రాజకీయాలను విశ్లేషించడంలో కల్వకుర్తి నాయకులకు ఓ ప్రత్యేకత ఉందన్నారు.

తొలి సీఎం జైపాల్‌రెడ్డి అవుతుండే..

తెలంగాణ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ ఎందుకు అధికారంలోకి రాలేదని పార్టీ సీనియర్ నాయకులు తనను ప్రశ్నించారని, రాష్ట్రం ఇచ్చినా తెలంగాణకు ఎవరు నాయకత్వం వహిస్తారని ఎవరు ముఖ్యమంత్రి అవుతారని చెప్పకపోవడం వల్లే నష్టం జరిగిందని తాను చెప్పినట్లు తెలిపారు. 2014లో తొలి ముఖ్యమంత్రిగా సూదిని జైపాల్‌రెడ్డిని ప్రకటించి కల్వకుర్తి అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఉంటే కాంగ్రెస్‌అధికారంలోకివచ్చి ఉండేదన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు వచ్చినప్పుడు తెలంగాణ బిల్లు ఆమోదం కాదేమోనని ఆందోళన చెందుతుంటే అప్పటి స్పీకర్ మీరాకుమారికి జైపాల్‌రెడ్డి ఒక సూచన చేశారని, మూడ్ ఆఫ్ ది హౌజ్ మూసి తలుపులు మూసి తెలంగాణ బిల్లులు ఆమోదించుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందని చేసిన సూచన మేరకు రాష్ట్రం ఏర్పడిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ ఆవశ్యకతను జైపాల్‌రెడ్డి వివరించడం వల్లే తెలంగాణ ఏర్పాటు సులభమైందన్నారు. మరోసారి అవకాశం కల్వకుర్తి బిడ్డగా ఇక్కడే జెడ్పీటీసీగా తనను గెలిపిస్తే ఈరోజు సీఎం స్థాయికి ఎదిగానని చెప్పారు. జాతీయ రాజకీయాల్లో పీవీ నర్సింహారావు తర్వాత దక్షిణ తెలంగాణకే వన్నె తెచ్చిన గొప్ప నాయకులు సంస్కర్త సూదిని జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. సిద్ధాంతకర్తగా, దేశరాజకీయాలను నాలుగుర్లు శాసనసభసభ్యుడిగా, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా ఎంత ఎదిగినా ఒదిగి ఉన్నాడని పేర్కొన్నారు. తాను నిమ్మన సిద్ధాంతాన్ని పాటించిన వ్యక్తి జైపాల్‌రెడ్డి. ఎడ్ల కిష్టారెడ్డి, ద్యాపగోపాల్‌రెడ్డి, మహేంద్రనాథ్, జైపాల్‌రెడ్డి లాంటి వారికి పదవులతో గౌరవం రాలేదని, వారి వల్లే పదవికి గౌరవం వచ్చిందన్నారు.

వనపర్తి ఎస్పీని సన్మానించిన క్రీడాకారులు

వనపర్తి ప్రతినిధి జులై 28 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని వనపర్తికి చెందిన అభి స్పోర్ట్స్ నుంచి క్రికెట్ కోచ్ శ్రీరాం బాబు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ ని జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు శిక్షణ పొందుతున్న క్రికెట్ క్రీడాకారులు ఎస్పీ ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఎస్పీతో క్రికెట్ క్రీడాకారులు కలిసి క్రికెట్ ఆడడం చాలా సంతోషంగా ఉందని చిన్నారులు ఆనందరం వ్యక్తం చేశారు.

ఆలయానికి తబ్లాలు, హార్మోనియం అందజేత

మాజీ ఎంపీపీ అన్నగల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి

రాజాపూర్, జులై 28 ప్రభాతవార్త : రాజకీయంలోనే కాదు...దైవచింతనలోనూ ముందువరుసలో ఉంటారు. మాజీ ఎంపీపీ అన్నగల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి. రాజకీయపరంగా ఎంత బిజీగా ఉన్నా..దైవభక్తికి సమయాన్ని కేటాయిస్తూ...ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. వారిరువురు. ఒకరు మాజీ ఎంపీపీగా..మరోకరు మాజీ సర్పంచ్ గా కొనసాగి వారికి తోచిన సహాయ సహకారాలు అందిస్తూ..దైవ భక్తిలోనూ రాణిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పవచ్చు. శ్రీ శివ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయనిర్మాణంలోను గ్రామ పెద్దలు...యువకుల సమన్వయంతో వారు ముఖ్యపాత్ర పోషించారు. శనివారం రాత్రి రాజాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శివ సీతారాంజనేయ స్వామి ఆలయానికి మాజీ ఎంపీపీ నర్సింలు తబ్లాలు అందజేయగా..మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి హార్మోనియం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక భావనను కూడా పెంపొందించుకోవాలన్నారు. ఎవరు చేసే వృత్తిలో వారు బిజీగా ఉన్నా దైవ భక్తి కోసం కొంత సమయాన్ని కేటాయిస్తే ప్రజల్లో భక్తి భావం పెంపొందించడంతోపాటు...ముక్తి లభిస్తుందని అన్నారు. అనంతరం భజన బృందం సభ్యులు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ అన్నగల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి రాజకీయంగా రాణిస్తూ...దైవ చింతనలోనూ తమ భక్తిని చాటుతున్నారని...భజన బృందం సభ్యులు కోరిక తడువే ఒకరు తబలాలు అందజేయగా మరొకరు హార్మోణియం అందించి భజన కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో మాజీ ఎంపీపీప అన్నగల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డిని భజన బృందం సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వనపర్తి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి అచ్చయ్య, భజన బృందం సభ్యులు కటిక శ్రీనివాసులు, గొల్లపల్లి పెంటయ్య, కుమ్మరి కృష్ణయ్య, వాస జగతయ్య, కప్పెరి సత్యనారాయణ రెడ్డి, వనపర్తి సత్తయ్య, నారాయణరెడ్డి, కుమ్మరి మల్లయ్య, సున్నపు నర్సింలు తదితరులు ఉన్నారు.

కొడి పీర్లను దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు

ఆత్మకూర్ జులై 28 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ప్రతిష్టించిన టువం టి కొడి పీర్లను ఆదివారం రాత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కల్లుగీత పారిశ్రా మిక విభాగం చైర్మన్ నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాద్యక్ష లు మొగలి గంగాధర్ గౌడ్ తదితరులు కొడి పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. పట్టణంలో ప్రతిష్ట చేసిన టువంటి కొడి పీర్ల వేడుకలు కులమాతాలకతీతం గా సోదర భావంతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ పథకాలను అందరికీ అందజేసేలా కోరు కున్నామని వారు తెలిపారు. అంతేకాకుండా మఖ్తల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది ఎందుకు దైవచింతనతో ఆశీర్వదిం చాలంటూ కొడి పీర్లను వేడుకుంటున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,రహమతుల్లా, నల్లగొండ శ్రీనివాసులు ,విష్ణువర్దన్ ,మనివర్దన్ రెడ్డి ,తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భూత్పూర్ హెల్త్ అసిస్టెంట్‌కు గౌరవ డాక్టరేట్

- సామాజిక సేవ,పలు సేవా పతకాలు పొందిన హెచ్‌ఓ శ్రీనివాస్..
- గ్లోబల్ హెమెన్ పీస్ యూనివర్సిటీ వర్చివల్ ఇన్‌స్టిట్యూట్‌చే డాక్టరేట్..

భూత్పూర్,జూలై 28,ప్రభాతవార్త : భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సహాయ కుడి(హెల్త్ అసిస్టెంట్)గా పనిచే స్తున్న మేకల శ్రీనివాస్‌కు ఆదివారం డిల్లీలోని గ్లోబల్ హుమెన్ పీస్ యూనివర్సిటీ వర్చివల్ ఇన్‌స్టిట్యూట్ గౌరవ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశా రు.శ్రీనివాస్ హెల్త్ అసిస్టెంట్‌గా కరోనా వ్యాక్సినేషన్‌లో ప్రత్యేక శిక్షణ పొంది విశిష్ట సేవలందిం చారు.ఉత్తమ ఉద్యోగిగా జిల్లా స్థాయిలో పతకాలతో పాటు అవార్డులు దక్కించుకున్నారు. పలు సామాజిక సేవలో భాగస్వామియై పలు ప్రశంసాపత్రాలతో పాటు విశిష్టసేవా పురస్కారా లు దక్కించుకున్నారు శ్రీనివాస్.ఇవన్ని పరిగణనలోకి తీసుకున్న గ్లోబల్ హుమెన్ పీస్ యూనివర్సిటీ ఆదివారం డిల్లీలో శ్రీనివాస్‌కు డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది.శ్రీనివాస్‌కు డాక్టరేట్ పట్టా లభించినందున తన ఉద్యోగులతో పాటు పీహెచ్‌సీ అధికారులు,సిబ్బంధి ప్రశంసలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

సాహిత్యంతో మానసిక వికాసం,పరిణతి

మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్ జులై 28 ప్రభాతవార్త : సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణం లోని యాదవ సంఘం భవనంలో ప్రముఖ కవి రచయిత నాగవరం బాల్‌రాం రచించిన రిప్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావి ష్కరణ చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. నాగవరం బాల్‌రాం గత యాభై ఏళ్ల తమ సాహిత్య జీవితంలో మనిషికి సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు. సమాజంలో వివాదాలు, వివక్షలు లేకుండా ప్రశాంతంగా ఉండేలా మనిషి ఎదగాలనేది ఆయన ఆకాంక్ష నిరంజన్ రెడ్డి తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖ రరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలోనూ సాహిత్య జీవితంలోనూ నాగవరం బాల్‌రాం అజాత శత్రువుగా ముందు కు సాగుతున్నారని కొనియాడారు. రిప్లెక్షన్స్ కవితలు నేటి తరం చదవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని అందుకు ఆ పుస్తకాలు జిల్లాలోని ప్రతి పాఠశాలకు అందజేసేలా తాను ఆర్థిక సాయం అందజేస్తానని అన్నారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్‌రాం ను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించారు. అతిథిలుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య ,ప్రముఖ వైద్యులు డా. భూపెష్ కుమార్, సుజాతమ్మ కిరణ్ కుమార్, సత్తార్, చిన్న రాములు, కౌన్సిలర్స్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ నాగన్న, గులాం ఖాదర్ సాహితి వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి వనపట్ల సుబ్బయ్య, డా.వీరయ్య బైరోజు చంద్ర శేఖర్, నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసులు, వహీద్ ఖాన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

స్మృతి వనంలో శ్రమదానం చేసిన మహిళలు

గద్వాల జులై 28 ప్రభాతవార్త : రాజీవ్ మార్గంలో ఉండే స్మృతి వనంలో కే మోహన్ రావు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సూచన మేరకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మహిళ లు శ్రమదానంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో గడ్డిని, పిచ్చి మొక్కలే తొలగించారు. సభ్యులు చాటామంది పాల్గొన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ స్మృతి వనము రోజుకు, రోజుకుఅభివృద్ధి చెందుతున్న కారణంగా అతి త్వరలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ నేతృత్వంలో మొక్కలు చెట్లు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెఇపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యాచరణపూపొందిస్తున్నామని, అందులో పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలను శృతి వనము లో భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. 1969 ఉద్యమంలో గద్వాల ప్రాంతవాసులైన అనువులు బాసిన పాశం సర్వారెడ్డి, కొట్టం వేణుగోపాలు పేరట మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. స్మృతి వనము అభివృద్ధి కార్యక్రమాలు కలెక్టర్ ఆదేశానుసారయు జరుగుతున్నాయని తెలిపారు. ఇట్టి బృహత్తరమైనటువంటి మంచి కార్యక్రమానినఇ అందరూ పాల్గొనవలసినదిగా, సహకరించవలసినదిగా అధనయక్షులు కోరారు. ఇందులో వాకర్ సభ్యులు మాధవి, కె.అరుణ ,శ్రీలత, హిమబిందు మహేశ్వరి తో పాటు కురువరాములు, కృష్ణయ్య తిమ్మప్ప, సాధదుల్లా, స్మృతి వనముకు వచ్చే సందర్శకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలో సత్తాచాటిన జశ్వంత్

జడ్చర్ల, జూలై 28 ప్రభాతవార్త: హర్యానాలోని భివానీలో ఈనెల 25నుండి 28వరకు జరిగిన 42వ సీనియర్ నెట్‌బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2024-25లో రాష్ట్ర నెట్‌బాల్ పురుషుల జట్టు రజత మెడల్‌ను కైవసం చేసుకుంది. పోటీల్లో రాష్ట్ర జట్టులో జడ్చర్ల మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల చెందిన విద్యార్థి జశ్వంత్ ఎంపిక కాగా జాతీయ స్థాయిలో పోటీల్లోనూ సత్తాచాటి తనదైన ప్రతిభ కనబర్చారు. జీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, విజెందర్‌జింగ్ జీ సెక్రటరీ జనరల్ నెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నెట్‌బాల్ కుటుంబ సభ్యులందరూ తెలం గాణలో నెట్‌బాల్ అభివృద్ధికి ప్రత్యేకించి రాష్ట్ర అధ్యక్షుడు బి విక్రమ్ ఆదిత్యరెడ్డి, నెట్‌బాల్ కుటుంబ సభ్యులందరూ ఎంతో కష్టపడుతున్నారు. ఈ గొప్ప విజయాన్ని సాధించినందుకు జనరల్ సెక్రటరీ నెట

చిలకలగూడలో ఘనంగా బోనాలు

సికింద్రాబాద్, జూలై 28 ప్రభాతవార్త:

చిలకలగూడ కట్టమైసమ్మ, నల్లపోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శనివారం అర్ధరాత్రినుంచే భక్తులు రావడం ప్రారంభించడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్నిఏర్పాట్లు జరిపారు. బోనం సమర్పించడానికి మహిళా భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవార్ల దర్శనం చేసుకోడానికి భక్తులు క్యూలు కట్టారు. ఆలయం లోపలు నిర్వాహకులు సరైన క్యూ పాటిండానికి ఏర్పాట్లు సక్రమంగా జరుపక పోవడంతో వెలుపల నుంచి వచ్చే భక్తులు నేరుగా అమ్మవార్లను దర్శించుకోడానికి వెళుతుండడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. డప్పు వాయిద్యా లకు లయబద్దంగా పోతరాజులు నృత్యాలు చేస్తు ఆలయానికి చేరుకున్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న నేతలు....

చిలకలగూడలోని కట్టమైసమ్మ, నల్లపోచమ్మ అమ్మవార్లను పలువురు నేతలు దర్శించుకున్నారు. మంత్రి కొండ సురేఖ అమ్మవార్లకు బోనం సమర్పించు కొని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్, కార్పొరేటర్‌లు సామలహేమ, కంది శైలజ, కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్‌కుమార్, గంటా రాజుసాగర్ ఇతర నేతలు దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు.

తల్లిని గౌరవిస్తే దేవతలను పూజించినట్టే : దామోదర్ గుప్తా

నాంపల్లి, జూలై 28 ప్రభాతవార్త : అమ్మవారికి నైవేద్యం పెడతాం.... ప్రార్థిస్తాం... ఆమె కరుణా కటాక్షాలు అందరిపై ప్రసరించాలని కోరుతూ ఉంటాము కానీ ముందుగా మన ఇంట్లోని కన్నతల్లిలో అమ్మవారిని చూసుకొని గౌరవిస్తే ఆ దేవతలను పూజించినట్లేనని, అమ్మవారు తప్పక కరుణిస్తారని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా తెలిపారు. అలాగే గురుపూర్ణమ సందర్భంగా మన అభ్యుదయం, ఉన్నతికి మూలకారకులైన గురువులను కూడా గౌరవిద్దామని పిలుపునిచ్చారు. బోనాలు, బతుకమ్మ తెలంగాణలో సామాజిక పండుగలు ఉత్సవాలని, బోన మంటే తరతరాలు ఆనవాయితీగా వస్తున్నది అమ్మవారికి పెట్టే నైవేద్యమని, ప్రజలు అన్నివిధాలా సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించడమేనని అన్నారు. ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కె.వి.రమణారావును సేవలను శ్లాఘిం చారు. కళాకారుల తల్లిదండ్రులను అభినందించారు. లయన్ కె.వి.రమణారావు స్వాగతోపన్యాసంలో నేటి వేడుకలు జనజాతరను తలపిస్తున్నాయని, ఒకపక్క బోనాల ఆటపాటల భక్తిరస ప్రదర్శనలు, మరోపక్క గురుదేవుల శిష్యుల కళా ప్రదర్శనలు హోరెత్తించి మైమరపించాయన్నారు. జైజవాన్ జైకిసాన్ జైకళాకార్ సంస్థ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ కె.వి.రమణాచారి నిర్వహణలో వైభవోపేతంగా జరిగిన ప్రతిష్టాత్మక తెలంగాణ బోనాలు, గురుపౌర్ణమి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్‌గుప్తా ఆత్మీయ అతిథులు ఎ.రఘునందన్, శ్రీనివాస్‌శర్మ, వి.విజయ కుమార్, ప్రత్యేక అతిథులు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీతలు డా. వేదాంత రాధేశ్యామ్; యక్షకంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు; ప్రముఖ నటులు సునామీ సుధాకర్; చంద్రశేఖర్ రాథోడ్ తదితరులతో కలిసి ముందుగా ప్రత్యేక అతిథులను లెజెండరీవింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డ్స్ నమోదుపత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

కల్పవల్లి.. కరుణించు తల్లీ !

బోనమెత్తిన భాగ్యనగరం.. లాల్‌దర్వాజ బోనాలు..భారీగా తరలివచ్చిన భక్తులు
అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సిఎం మల్లు బట్టివిక్రమార్క
సింహవాహిని మాతా మహంకాళి ఆలయంలో ఘనంగా బోనాల వేడుకలు

హైదరాబాద్, జూలై 28 ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల వేడుకలు ఆదివారం హైదరాబాద్‌లో వైభవంగా జరిగాయి. భాగ్యనగరంలో ఆధ్యాత్మికతను ద్విగుణీకృతం చేశాయి. పాతబస్తీతో పాటు సిటీలో వాడవాడలా వేడుకలు ఉత్సాహంగా సాగాయి. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సినీ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు దేవాలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఏ వీధి చూసినా సందడి సందడిగా కనిపించింది. చార్మినార్ భాగ్యలక్ష్మీ దేవాలయం, లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి, మీరాలంమండి శ్రీమహంకాళేశ్వర, సుల్తాన్‌షాహీ జగదాంబ, అక్కన్న మాదన్న, బేలా మతేశ్వరి ముత్యాలమ్మ, గౌలిపురా కోట మైసమ్మ, ఉప్పుగూడ మహంకాళి, హరిబౌలి బంగారు మైసమ్మ, అంబర్‌పేట మహంకాళి ఆలయాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆషాడమాసం చివరి ఆదివారం పాతబస్తీలో లాల్‌దర్వాజా సింహవాహినీ అమ్మవారి బోనాల ఉత్సవం కన్నులపండువగా జరిగాయి. తెల్లవారు జాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల జాతరకు ప్రభుత్వం 20 కోట్లు కేటాయించిందని అన్నారు. 10 వేల కోట్లు నగర అభివృద్ధికి కేటాయించిందని అన్నారు. నగర అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు వేసిందన్నారు. బోనాల పండుగ భూమి పుత్రులపండుగ అని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరే పండుగ అన్నారు. నగర ప్రజలను లాల్ దర్వాజ్ మహంకాళి అమ్మవారు కాపాడుతున్నారని తెలిపారు.

మరోవైపు నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం బోనాలతో సందడి నెలకొంది. చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మీ అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అలాగే పాతబస్తీలో 16 ఉమ్మడి దేవాలయాల్లో భక్తులు పెద్దఎత్తున రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. గౌలిపురలోని ముత్యాలమ్మ టెంపుల్ (భారత మాత మహంకాళి మందిరం), దూద్‌బౌలి పయనీర్ ముత్యాలమ్మ టెంపుల్‌లో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భాగ్యలక్ష్మీ టెంపుల్, అక్కన్న మాదన్న మహంకాళి మందిరం, మీరాలంమండిలోని మహంకాళీశ్వర ఆలయాలకు భక్తుల తాకిడి తీవ్రంగా కనిపిం చింది. అంబర్‌పేట మహంకాళి ఆలయంలో విఐపీ తాకిడి ఎక్కువ కావడంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎంపి వి.హనుమంతరావు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని శాలువతో సత్కరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

చాంద్రాయణగుట్ట, జూలై 28 ప్రభాతవార్త : పాతబస్తీలో బోనాల ఉత్సవాల అనంతరం చివరి రోజు సోమవారం భాగ్యనగర్ శ్రీమహంకాళి బోనాల జాతర ఉత్సవాల ఉమ్మడి దేవాయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో మాతేశ్వరి అమ్మవారి ఘటాల ఊరేగింపు కొనసాగనుంది.

నేడు మాతేశ్వరీ మహంకాళి అమ్మవారి ఘటాల ఊరేగింపు

మధ్యాహ్నం లాల్‌దర్వాజ సింహవాహిణి మహంకాళి ఆలయం, ఉప్పుగూడ మాతేశ్వరి మహంకాళి ఆలయం, హరిబౌలి అక్కనమాదన్న మహంకాళి ఆలయం, మీరాలంమండి శ్రీమహంకాళేశ్వర, సుల్తాన్‌షాహీ జగదాంబ, అక్కన్న మాదన్న, బేలా మతేశ్వరి ముత్యాలమ్మ, గౌలిపురా కోట మైసమ్మ, ఉప్పుగూడ మహంకాళి, హరిబౌలి బంగారు మైసమ్మ, అంబర్‌పేట మహంకాళి ఆలయాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆషాడమాసం చివరి ఆదివారం పాతబస్తీలో లాల్‌దర్వాజా సింహవాహినీ అమ్మవారి బోనాల ఉత్సవం కన్నులపండువగా జరిగాయి. తెల్లవారు జాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల జాతరకు ప్రభుత్వం 20 కోట్లు కేటాయించిందని అన్నారు. 10 వేల కోట్లు నగర అభివృద్ధికి కేటాయించిందని అన్నారు. నగర అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు వేసిందన్నారు. బోనాల పండుగ భూమి పుత్రులపండుగ అని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరే పండుగ అన్నారు. నగర ప్రజలను లాల్ దర్వాజ్ మహంకాళి అమ్మవారు కాపాడుతున్నారని తెలిపారు.

ఘటం ఊరేగింపు ఏనుగు అంబారీపై ఊరేగనుంది. ఈ ఊరేగింపును నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారు. ఊరేగింపు కొనసాగే ప్రధానమైన లాల్‌దర్వాజ, శాలిబండా, చార్మినార్, మదీనా సర్కిల్, నయాపూల్ ఢిల్లీ దర్వాజ వరకు కొనసాగుతుంది.

ఢిల్లీ వరదల్లో విషాదం

నగర విద్యార్థినితో పాటు మరో ఇద్దరు మృతి
మృతురాలి కుటుంబానికి కేంద్ర మంత్రి పరామర్శ

అడ్డగుట్ట, జూలై 28, ప్రభాతవార్త:



కొద్ది రోజులుగా ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా అక్కడ సివిల్స్‌కి శిక్షణ తీసుకుంటున్న సికింద్రాబాద్‌కు చెందిన విద్యార్థిని తానియా సోనీ(25) మృతిచెందిన ఘటన సర్వత్రా చర్చ నీయాంశ మైంది. దీనిపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి చెందారు. మృతురాలి తండ్రి వినయ్‌కుమార్‌ను ఫోన్లో పరా మర్శిం చారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఢిల్లీ పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడారు. తానియా సోనీ మృత దేహానికి సంబంధించిన ఫార్మాలిటీలను పూర్తి చేసి త్వరగా హైదరాబాద్‌కు పంపే ఏర్పాట్లు చేయాలని ఢిల్లీలోని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఏకధాటిగా కురుస్తున్న వానల వల్ల ఢిల్లీలోని కోచింగ్ సెంటర్‌లోకి భారీగా వరద నీరు పోటెత్తడంతో రాష్ట్రానికి చెందిన తానియా సోని(25) ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. రాజేంద్రనగర్ ప్రాంతంలోని రావ్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ బిల్డింగ్‌లో వరదనీరు చేరింది. బేస్‌మెంట్‌లోని లైబ్రెరీలో ముగ్గురు విద్యార్థులు చదువుకుంటుండగా వేగంగా పారుతున్న వరదనీరు ఒక్కసారిగా ముంచెత్తింది. దాంతో ఎటూ వెళ్ళలేని స్థితిలో విద్యార్థులు తానియా సోనీ(25), శ్రేయా యాదవ్(25), నెవిన్ డాల్విన్(28)లు ఆ వరదలో చిక్కుకుని నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. అప్పటికే రంగంలోకి దిగిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. వరదలో చిక్కుకున్న మరికొందరు విద్యార్థులను కాపాడి సురక్షితంగా బయటకు తీశారు.

నేడు మాతేశ్వరీ మహంకాళి అమ్మవారి ఘటాల ఊరేగింపు

చాంద్రాయణగుట్ట, జూలై 28 ప్రభాతవార్త : పాతబస్తీలో బోనాల ఉత్సవాల అనంతరం చివరి రోజు సోమవారం భాగ్యనగర్ శ్రీ మహంకాళి బోనాల జాతర ఉత్సవాల ఉమ్మడి దేవాయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో మాతేశ్వరి అమ్మవారి ఘటాల ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగనుంది. మధ్యాహ్నం లాల్‌దర్వాజ సింహవాహిణి మహంకాళి ఆలయం, ఉప్పుగూడ మాతేశ్వరి మహంకాళి ఆలయం, హరిబౌలి అక్కనమాదన్న మహంకాళి ఆలయం, మిరాలం మండి మాతేశ్వరి ఆలయంలో భవిష్యవాణి వినిపించే కార్యక్రమం అనంతరం ఘటాల ఊరేగింపు కొనసాగనుంది. హరిబౌలి శ్రీ అక్కన్నమాదన్న మహంకాళి ఆలయం అమ్మవారి ఘటం ఊరేగింపు ఏనుగు అంబారీపై ఊరేగనుంది. ఈ ఊరేగింపును నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారు. ఊరేగింపు కొనసాగే ప్రధానమైన లాల్‌దర్వాజ, శాలిబండా, చార్మినార్, మదీనా సర్కిల్, నయాపూల్ ఢిల్లీ దర్వాజ వరకు కొనసాగుతుంది. ఊరేగింపు మార్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

గంజాయి విక్రేత అరెస్ట్

300 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం

వంజగుట్ట, జూలై 27 (ప్రభాతవార్త): గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం మిషన్ ధూల్‌పేట పేరుతో ఇటీవల తెలంగాణ పోలీసులు నిఘాపెట్టి ఏకంగా ధూల్‌పేట నుండి జూబ్లీహిల్స్, వెంకటగిరి ఇతర ప్రాంతాలకు గంజాయి సరఫరా జోరుగా సాగుతోంది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు తెలిపిన వివరాల ప్రకారం వెంకటగిరికి చెందిన చల్లా వినయ్‌కుమార్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తుంటాడు. వినయ్‌కుమారు ధూల్‌పేట నుంచి డ్రై గంజాయి తీసుకువచ్చి వెంకటగిరిలో అమ్ముకాలు సాగిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జూబ్లీహిల్స్ ఎక్సయిజ్ అధికారులు కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని అతని నుంచి 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వెంటనే వినయ్‌కుమార్‌ను అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ల శాతం పెంచాలి

సైఫాబాద్, జూలై 28 ప్రభాతవార్త: గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం పంచాయితీరాజ్ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 22 నుంచి 42కు పెంచాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేసి రాష్ట్రాని స్తంభింప జేస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 14 బిసి సంఘాలు, 22 బిసి కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జనాభా లెక్కలు తీయకుండా రిజర్వేషన్‌లు పెంచకుండా పాత పద్ధతిలో 20 శాతం రిజర్వేషన్‌లతో ఎన్నికలు జరపడానికి కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. ముఖ్య మంత్రులు, రాష్ట్రమంత్రులుగా అగ్రకులాలే ఉంటున్నారని, ఇంతవరకు బిసిలకు ముఖ్యమంత్రి పదవి దక్కలేదని, మేజారిటి కార్పొరేషన్‌ల చైర్మన్‌లుగా అగ్రకులాలవారే ఉన్నారని ఆరోపించారు. కనీసం బిసిలకు సర్పంచ్ పదవులు కూడా ఇవ్వారా?, ఇదేక్కడి న్యాయమని, కామారెడ్డిలో 42 శాతంకు పెంచుతామని ప్రకటించారని, ఆ డిక్లరేషన్ ఏమైందని? ఆయన ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం కులాలవారిగా లెక్కలు సేకరించి పంచాయితీరాజ్ రిజర్వేషన్‌లను 42 శాతంకు పెంచాలని, ఈ మేరకు ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ కులాల వారిగా లెక్కలు తీసి

మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

జనాభా ప్రకారం రిజర్వేషన్‌లు పెంచుతామని పలు బహిరంగ సభలో ప్రకటించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిసిల రిజర్వేషన్‌లు పెంచితే సమస్యలు వస్తాయని సిఎం రేవంత్‌రెడ్డి శనివారం మంత్రులతో, అధికారులతో చర్చల్లో అన్నారని, సమగ్ర కులగణన చేసి దాని ప్రకారం రిజర్వేషన్‌లు పెంచితే న్యాయపరమైన, చట్టపర మైన అవరోధాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేక కేసులలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని తీర్పులు చెప్పిందని, ఉత్తరప్రదేశ్ కేసులో కులగణన చేసి రిజర్వేషన్లు పెంచితే అభ్యంతరం లేదని చెప్పిందని ఆయన తెలిపారు. అగ్రకులాలకు విద్యా, ఉద్యోగరంగాలలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు, 50 శాతం సీలింగ్ కాలం చెల్లిన విధాన మన్నారు. జనాభా ప్రకారం రిజర్వేషన్‌లు పెంచుకోవచ్చునని, తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్‌లు కొనసాగతున్నాయని, బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం రిజర్వేషన్‌లు బిసిలకు కల్పించిందని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వాగ్దానం ప్రకారం రిజర్వేషన్‌లు పెంచాలంటే మొదట సమగ్ర జనగణనలో కులగణన చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో బిసి రిజర్వేషన్‌లు పెంచుతూ ప్రైవేటు బిల్లు పెడితే అన్ని పార్టీల మద్దతు లభిస్తుందని, ఇందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిసి నేతలు ఎర్ర సత్యనారాయణ, గోరిగె మల్లేష్‌యాదవ్, సి.రాజేందర్, కృష్ణుడు, రాజ్‌కుమార్, జిల్లపల్లి అంజీ, పగిళ్ళ సతీష్ తదితరులు పాల్గొన్నారు